TIMES OF VARTHA (27-05-24)ff_times of varha main (13-2).qxd 5/27/2024 7:29 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 27 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 314 | పేజీలు 06 | వెల : 6/-





# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

## కేటీఆర్, మహేశ్వరరెడ్డికి ఉత్తమ్ హెచ్చరిక

**కిషన్‌రెడ్డిని ఓవర్ టేక్ చేయాలనే ప్రయత్నంలో ఏలేటి**

**ప్రతిపక్షాల విమర్శల్లో నయా పైస నిజం లేదు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోనంటూ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డిని హెచ్చరించారు. ఏలేటి బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డిని ఓవర్‌టేక్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు. అంత ఓవర్ స్పీడ్ పనికి రాదని ఏలేటిని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వరరెడ్డిని తామే పెంచి పోషించామని తెలిపారు. ఇప్పుడేమో అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి డబ్బులు పంపి ఫ్లోర్ లీడర్ పదవి కొనుక్కున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్, మహేశ్వరరెడ్డి తెలిసీతెలియకుండా ఇష్టమెచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయన్నారు. సివిల్ సప్లరు శాఖపై అబద్ధాలు, అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో నయా పైసా నిజం లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సివిల్ సప్లరు శాఖలో రూ.58వేల కోట్లు అప్పులు చేసిందని తెలిపారు. సివిల్ సప్లరు కార్పొరేషన్‌లోనూ రూ.11వేల కోట్ల అప్పులు చేసిందని వివరించారు. గత ప్రభుత్వం కంటే తామే ముందుగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ఎంఎస్‌పీ ధరకు కొనాలని రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ ధరకు కొన్న ఏకైక ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. డిఫాల్టర్ రైస్ మిల్లర్ల కోసమే ఆ రెండు పార్టీలు మాట్లాడుతున్నాయని ఆరోపించారు. మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూనే, వారే మిలర్లను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. బయట ధాన్యం గురించి మాట్లాడి లోపల భూముల విషయం చర్చించే సంస్కారం తమది కాదని స్పష్టం చేశారు. మిల్లర్ల దగ్గర డబ్బులు తీసుకోవడం కాదు కదా, కనీసం వాళ్లను తాను ఇప్పటివరకు కలవలేదన్నారు. తనలాంటి నిజాయితీపరుడిపై ఇష్టమెచ్చినట్టు మాట్లాడటం సరైంది కాదని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఒక్క గింజ కూడా కొనలేదన్నారు. టెండర్ నిబంధనల ప్రకారం ఒప్పుకుంటే ఎంత ధాన్యం అమ్మినా ప్రభుత్వం కొంటుందని స్పష్టం చేశారు. మిల్లర్లపై ఇంత కఠినంగా ఉన్న ప్రభుత్వం తమదేనని వివరించారు. తప్పు చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఎక్కువగా మాట్లాడితే పెద్ద లీడర్ అవ్వరు**

**ఏలేటికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సలహా**

రాజకీయాల్లో ఎక్కువగా మాట్లాడితే పెద్ద లీడర్ అవ్వరనీ, వాస్తవాలు మాట్లాడితేనే అవుతారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సలహా ఇచ్చారు. 'మహేశ్వర రెడ్డికి ఇంత బుద్ధి వచ్చిందా? బీజేపీలోకి వెళ్ళగానే వాళ్ళ తప్పులు ఒప్పులుగా మారాయా? లీడర్ కావాలని కోరికతో నిజాలను దాస్తారా?' అని ప్రశ్నించారు. పేపర్లో పేరు వస్తే చాలు అన్న తీరులో వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. తడిచిన ధాన్యాన్ని కొన్న ప్రభుత్వం ఏదైనా ఉందా? సివిల్ సప్లరు శాఖ ఇంత అప్పుల్లోకి పోవడానికి కేంద్ర ప్రభుత్వం కారణం కాదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ధాన్యం సగటు ధర రూ. 1700 మాత్రమే, ఇప్పుడు రూ. 2022 ఉందన్నారు. మిల్లర్లు చేస్తున్న తప్పుకు ప్రభుత్వాన్ని బదనాం చేస్తారా? అని ప్రశ్నించారు. 'ఐదేండ్లలో కేసీఆర్ రుణమాఫీ చేయలేదు. మేం ఐదు నెలల్లో చేయబోతున్నాం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారా?' అని నిలదీశారు.

**విద్యుత్ వినియోగం పెరిగింది కరెంట్ అంతరాయం విపక్షాల దుష్ప్రచారమే : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

గతేడాది డిసెంబర్ కంటే ఈసారి విద్యుత్ వినియోగం మరింత పెరిగిందని, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. వినియోగం పెరిగినప్పటికీ కరెంట్ సరఫరాకు అంతరాయం లేకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. కరెంట్ కోతలపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసినా ఆశించిన సీట్లు రావట్లేదనే అక్కసుతో కాంగ్రెస్

మిగతా 6లో..



# 2024 టైటిల్ నైట్‌రైడర్స్ వశం

- టైటిల్ పోరులో సన్‌రైజర్స్‌కు భంగపాటు
- హైదరాబాద్ బ్యాటర్ల అనూహ్య వైఫల్యం
- హైదరాబాద్ 113/10, కోల్‌కత 114/2

చెన్నై : కోల్‌కత నైట్‌రైడర్స్ సాధించింది. 2022, 2023 సీజన్లలో ఏడో స్థానానికి పరిమితమై కనీసం ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించని నైట్‌రైడర్స్ 2024 ఐపీఎల్ చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం చెన్నై చెపాక్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన కోల్‌కత నైట్‌రైడర్స్ మూడోసారి టైటిల్ సొంతం చేసుకుంది. 114 పరుగుల ఛేదనలో కోల్‌కత బ్యాటర్లు అదరగొట్టారు. ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (39, 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) మెరువగా.. నం.3 బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ (52 నాటౌట్, 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (6 నాటౌట్) ఆకట్టుకున్నాడు. 10.3 ఓవర్లలోనే కోల్‌కత నైట్‌రైడర్స్ లాంఛనం ముగించింది. రెహ్మానుల్లా, వెంకటేశ్ రెండో వికెట్‌కు 91 పరుగులు జోడించి సన్‌రైజర్స్ ఆశలు ఆవిరి చేశారు. సునీల్ నరైన్ (6) నిరాశపరిచాడు. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను కోల్‌కత పేసర్లు మిచెల్ స్టార్క్ (2/14), హర్షిత్ రానా (2/24), ఆండ్రీ రసెల్ (3/19) స్వింగ్, పేస్, స్లో బాల్స్‌తో వణికించారు. 18.3 ఓవర్లలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 113 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ పాట్ కమిన్స్ (24, 19 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), హెన్రిచ్ క్లాసెన్ (16, 17 బంతుల్లో 1 ఫోర్), ఎడెన్ మార్‌క్రామ్(20, 23 బంతుల్లో 3 ఫోర్లు) చెప్పుకోదగిన పరుగులు సాధించారు. ట్రావిశ్ హెడ్ (0), అభిషేక్ శర్మ (2) విఫలమయ్యారు.


టాప్ ఫ్లాప్ షో : ఐపీఎల్ ఫైనల్లో టాస్ నెగ్గిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆ తర్వాత ఏదీ కలిసి రాలేదు. ఎర్రమట్టి పిచ్‌పై తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సన్‌రైజర్స్ ఓపెనర్లను ఆరంభంలోనే కోల్పోయింది. అభిషేక్ శర్మ (2)ను మిచెల్ స్టార్క్ సూపర్ బాల్‌తో క్లీన్‌బౌల్డ్ చేయగా.. ట్రావిశ్ హెడ్ (0)ను తొలి బంతికే వైభవ్ అరోరా సాగనంపాడు. విధ్వంసక ఓపెనర్లు ఇద్దరూ ఆరు బంతుల్లో 2 పరుగులకే నిష్క్రమించగా సన్‌రైజర్స్ శిబిరం నైరాశ్యంలో కూరుకుంది. రాహుల్ త్రిపాఠి (9) దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించినా..మిచెల్ స్టార్క్ ముందు తలొంచక తప్పలేదు. ఓ ఫోర్, సిక్సర్‌తో ఆశలు రేపిన తెలుగు తేజం నితీశ్ కుమార్ (13) హర్షిత్ రానా ఓవర్లో వికెట్ పారేసుకున్నాడు. దీంతో 47/4తో సన్‌రైజర్స్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. టాప్-3 బ్యాటర్లలో ఎవరూ రెండెంకల స్కోరు అందుకోలేకపోయారు.

క్లాసెన్ ఆదుకోలేదు : ఈ సీజన్లో హైదరాబాద్‌ను క్లిష్ట పరిస్థితుల్లో నిలకడగా ఆదుకున్న హెన్రిచ్ క్లాసెన్ (16) సైతం ఈసారి నిలబడలేదు. ఎడెన్ మార్‌క్రామ్ (20)తో కలిసి క్లాసెన్ కాసేపు వికెట్ల పతనం ఆపాడు. దీంతో నెమ్మదిగా ఇన్నింగ్స్ గాడిలో పడినట్టే అనిపించింది. కానీ మార్‌క్రామ్ వికెట్‌తో కథ మళ్లీ మొదటికొచ్చింది.

# సివిల్ సప్లయ్స్‌లో రూ.1,100 కోట్ల కుంభకోణం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




పౌరసరఫరాలశాఖలో భారీ కుంభకోణం జరుగుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఆరోపించారు. ధాన్యం టెండర్లలో కాంగ్రెస్ సర్కా ర్ కుంభకోణానికి తెరలేపిందని, సన్నబియ్యం టెండర్లలో మొత్తం రూ.1,100 కోట్ల కుంభకోణం జరుగుతోందన్నారు. గ్లోబల్ టెండర్ల పేరుతో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని, 700 నుంచి 750 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ధాన్యం విక్రయం కోసం జనవరి 25న కమిటీ వేసి, టెండర్లు పిలిచి మొత్తం ప్రక్రియను ఒకేరోజులో పూర్తి చేయడంలో ఆంత ర్యం ఏమిటని ప్రశ్నించారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో రూ.700 నుంచి రూ.750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో రూ.300 కోట్లు.. మొత్తంగా రూ.1100 కోట్ల కుంభకోణం చేశారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, రవీందర్ సింగ్, పొన్నాల లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, రూ.1100 కోట్ల కుంభకోణం వివరాలను వెల్లడించారు.

మిగతా 6లో..

## బీభత్సం సృష్టించిన ఈదురు గాలులు


5లో..



# గుట్కా, పాన్ మసాలాలపై నిషేధం


**ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పొగాకు, నికోటిన్ కలిగిన గుట్కా, పాన్ మసాలాలపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డాక్టర్ దాసరి హరిచందన ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీటి తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తి స్థాయిలో నిషేధం విధించినట్టు ఆమె పేర్కొన్నారు. సాచెట్స్, పౌచెస్, కంటేనర్స్ తదితర ఏ రూపాల్లో ప్యాక్ చేసినవైనా సరే వీటిపై ఏడాది కాలంపాటు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.

**పటిష్టంగా అమలు చేయాలి : ప్రజారోగ్య పరిరక్షణ ఉద్యమకారులు**

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు పెరగడానికి పొగాకు వాడకం




ప్రధాన కారణం కావడంతో దానిపై నిషేధం విధించాలని చాలా కాలం నుంచి ఆరోగ్య రంగ నిపుణులు, సామాజికవేత్తలు కోరుతున్న సంగతి తెలిసిందే. క్యాన్సర్ కేసుల్లో ఓరల్ కేసులు గుట్కా, పాన్ మసాల ఉపయోగిస్తున్న వారిలో ఎక్కువగా ఉంటున్నాయి. వీటి వినియోగం వల్ల ఆయా వ్యక్తులు అనారోగ్యం పాలు కావడం, జీవితాన్ని కోల్పోవడమే కాకుండా కుటుంబాలపై ఆర్థికభారం పెరుగుతున్నది. ఒకవైపు చికిత్సకయ్యే ఖర్చు, మరోవైపు పని చేసే శక్తిని కోల్పోవడం, తద్వారా కుటంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని ప్రజారోగ్య పరిరక్షణ ఉద్యమకారులు పదే పదే హెచ్చరిస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిషేధం విధించగానే సరిపోదనీ, దాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.

TIMES OF VARTHA (27-05-24)ff_times of varha main (13-2).qxd 5/27/2024 7:29 AM Page 2



## బోనం ఎత్తుకున్న బిజెపి నియోజకవర్గం నాయకులు శ్రీనివాస్ గార్గే



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవంలో బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీనివాస్ గారికి ముఖ్యఅతిథిగా హాజరై బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పాడి పంటలు సక్రమంగా పండి, రైతులతో పాటు నియోజకవర్గ ప్రజలంద రూ బాగుండే విధంగా అమ్మవారి దీవెనలు అందించాలని ప్రార్థించారు. ఆయన వెంట బిజెపి నాయకులు మాధవ యాదవ్, పబ్బ శేఖర్, చీకట్ల రాజు, రాజాసింగ్, విశాల్ తో పాటు తదితరులు, ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడిపై దాడి

### తృటిలో తప్పించుకున్న కౌన్సిలర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు

### .దాడిని ఖండించిన మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజుకు కాంగ్రెస్ నాయకుడు పోచమ్మల గణేశ్‌కు కొంతకాలంగా భూమి విషయమై గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై పట్టణంలోని పెద్దమనుషుల సమక్షంలో ఓ ఆలయం వద్ద మాట్లాడుతుండగా మధ్యలో 5 లీటర్ల పెట్రోల్ డబ్బాతో వచ్చి నాగరాజుపై దాడికి దిగడమే గాకుండా ఒంటిపై పెట్రోల్ పోశాడు.అక్కడే ఉన్నవారు విషయం గ్రహించి వెంటనే పోచమ్మల గణేశ్‌ను పక్కకు తోసేశారు. దీంతో గజవాడ నాగరాజు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి దవాఖానలో చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు కామారెడ్డిలోని ప్రైవేటు దవాఖానలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ప్రశ్నించే గొంతుకను బెదిరింపులతో నిలువరించలేదు:హరీశ్‌రావు ప్రశ్నించే గొంతుకలైన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను కాంగ్రెస్ బెదిరింపులతో నిలువరించలేదని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు.రామాయంపేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజుపై కాంగ్రెస్ నాయకుడు పోచమ్మల గణేశ్ దాడిచేసిన విషయం తెలుసుకున్న హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ నాయకుల ఆగడాలు ఇలాగే ఉంటే ప్రతి దాడులు ఉంటాయన్నారు.కాంగ్రెస్ అండ చూసుకునే దాడులు కాంగ్రెస్ అండ చూసుకుని బీఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగడం మానుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నియోజక వర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ యాదగిరి హెచ్చరించారు.దవాఖానలో చికిత్స పొందుతున్న నాగరాజును పరామర్శించారు.దాడులు సరికావు: పద్మా దేవేందర్‌రెడ్డి పెట్రోల్ దాడికి గురైన కౌన్సిలర్ గజవాడ నాగరాజును మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పరామర్శించారు.కాంగ్రెస్ దాడులను ఇకపై సహించేది లేదన్నారు. సమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి గానీ వ్యక్తిగత కక్షలతో, పార్టీ పేరుతో దాడులు చేయడం సరికాదన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంతోపాటు మండలంలో ఆదివారం మధ్యాహ్నం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.బాన్సువాడ మండలంలోని బొర్లం,తాడుకోల్,బుడిమి,కొత్తబాదౌ, గ్రామాల్లో వీచిన ఈదురు గాలులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా బలమైన ఈదురుగాలి వేయడంతో పలు నివాసపు గుడిసెలు కూలిపోయాయి. ఇళ్లపై కప్పులు రేకుల షెడ్లు లేచిపోయాయి.భారీ వృక్షాలు నేల మట్టమయ్యాయి.బొర్లం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగి నేలపై పడ్డాయి.విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### ఎమ్మార్వో రమణారెడ్డి వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి,నాగారం,అర్వపల్లి,తుంగతుర్తి మండలాల లో పట్టభద్రుల ఎన్నికలను నేడు అనగా 27 ఉదయం 6:00 నుండి సాయంత్రం వరకు ఎలక్షన్ అధికారులు ఉద్యోగస్తులు పోలీస్ అధికారులచే గట్టి బందోబస్తు మధ్యన పట్ట భద్రులకు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పలు మండలాలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామన్నారు,మొదటి ప్రాధాన్యత ఓటును వినియోగించుకోవాలని తర్వాత రెండో వాటిని కూడా వినియోగించుకోవాలని పలు మండలాల్లోని పట్టభద్రులను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల తాసిల్దారులుతాసిల్దార్ సిబ్బంది పలు మండలాల ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపానికి 50వేల ఒక 100 16 రూపాయల విరాల అందించిన

### సీనియర్ జర్నలిస్టు, దేవారం సాయి రెడ్డి దంపతులు....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో జోడు హనుమాన్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నిర్మాణానికి ఇబ్రహీం పేట్ గ్రామ నివాసి, మాజీ బాన్సువాడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్,దేవారం సాయి రెడ్డి ఆదివారం తన పెళ్లి రోజు సందర్భంగా పురస్కరించుకొని 50 వేల ఒక వంద 16 రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు దేవారం సాయి రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేసి పూలమాల, జ్ఞాపికా, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు, ధన్యవాదాలు, తెలియజేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షములు ఎల్లవేళలా దేవారం సాయి రెడ్డి కుటుంబ సభ్యులపై ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ ప్రతినిధులు ఉద్దెర హనుమాన్లు, నాగులూరి శ్రీనివాస్ గుప్తా, మంత్రి గణేష్, వెంకట్ రెడ్డి, బండి పండరి యాదవ్, శ్రీనివాస్ గుప్తా, తదితరులు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మా భర్త దేవేందర్ రెడ్డికి షాక్

### పీఏసీఎస్ మేనేజింగ్ కమిటీ పదవి నుంచి తొలగింపు

### కోనాపూర్ సొసైటీ అక్రమాలపై శాఖాపరమైన చర్య


### రూ.2.26 కోట్లు రికవరీ చేయాలని డీసీసీబీ తీర్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గా ఉన్న దేవేందర్ రెడ్డి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆ సొసైటీ డైరెక్టర్లు కోఆపరేటివ్ ఉన్నతాధికారులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కోఆపరేటివ్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు సెక్షన్ 51 కింద ఎంక్వైరీ చేశారు. ఇందులో వివిధ పద్దుల ద్వారా సొసైటీకి సమకూరిన ఆదాయంలో లోన్ మంజూరు, బిల్లుల చెల్లింపు తదితరాల్లో రూ.2.26 కోట్లు దుర్వినియోగం అయినట్టు గుర్తించారు. సొసైటీలో అవకతవకలపై దేవేందర్ రెడ్డి మీద వచ్చిన అభియోగాల నేపథ్యంలో కోఆపరేటివ్ నిబంధనల ప్రకారం ఆయనను కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ మెదక్ జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ కరుణ ఈ నెల 22న ఉత్తర్వులు జారీ చేశారు.బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి భర్త ఎం. దేవేందర్ రెడ్డిపై అనర్హత వేటు పడింది. ఆయనను కోనాపూర్ పీఏసీఎస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ (డైరెక్టర్) పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో సంగారెడ్డిలో శుక్రవారం జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ జనరల్ బాడీ మీటింగ్‌లో దేవేందర్‌రెడ్డిని డీసీసీబీ డైరెక్టర్ పదవి నుంచి తొలగించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.దీంతో సొసైటీ డైరెక్టర్ పదవికి అర్హత కోల్పోవడంతో దేవేందర్ రెడ్డి సొసైటీ చైర్మన్‌పదవి, డీసీసీబీ డైరెక్టర్, ఇఫ్కో డైరెక్టర్ పదవిలోనూ కొనసాగే అవకాశం ఉ ఒడదని తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయనను డీసీసీబీ డైరెక్టర్ పదవి నుంచి తొలగించాలని డీసీసీబీ జనరల్ బాడీ మీటింగ్‌లో సభ్యులు తీర్మానం చేశారు. అంతేగాక కోనాపూర్ సొసైటీలో దుర్వినియోగం అయిన రూ.2.26 కోట్లు రికవరీ చేయాలని కూడా తీర్మానం చేశారు.

## బాన్సువాడలో ఇష్టారాజ్యంగా భారీ వృక్షాలను నరికి వేస్తున్న ఇటుక వ్యాపారస్తుడు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వృక్షో రక్షితే రక్షిత అనే నినాదాన్ని తూట్లు పొడుస్తున్న ఇటుక వ్యాపారస్తుడు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరిత హారం పథకం ప్రవేశపెట్టి అనేక నిధులతో ప్రతి గ్రామంలో చెట్లను నాటి పెంపకం సాగిస్తుంటే మరోవైపు ఇటిక వ్యాపారస్లు వాటిని నరికే పనిలోపడ్డారు బాన్సువాడ పట్టణం సంగమేశ్వర కాలనీ, చింతల్ నాగారం పరిధిలో రోడ్డు కు ఇరువైపులా ఉన్న భారీ వృక్షా లను ఒక కౌన్సిలర్ సహాయం తొ ఇటుక వ్యాపారి చెట్లను నరుకుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు ఏవి పట్టినట్టుగా కౌన్సిలర్ నేనున్నా నీకేం భయమని వ్యాపారికి ధీమా వ్యక్తం చేశారని. రోడ్డు వైపున ప్రయాణించే వ్యక్తులు ప్రశ్నిస్తే . కౌన్సిలర్ చెప్తేనే ఈ చెట్లను నరుకుతున్నాను అని అటుగా వేళ్ళే వారికి ఇటుక వ్యాపారి సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి ఇలాంటి నాయకులే అక్రమార్కులకు పొంతనపాడితే సమాజం ఎటువైపు వెళ్తుందో అని ముక్కున వేసుకుంటున్న ప్రజలు.

# రైతులను నిలువునా దోచుకుంటున్నారు



### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్, కొనుగోలుదారులందరూ కలిసి రైతులను నిలువునా దోచుకుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శనలో భాగంగా ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని భీమారం మండలంలోని పలు గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిపిఎం పర్యటనలో అనేక కఠోర వాస్తవాలు సిపిఎం బృందం దృష్టికి రావడం జరిగిందని తెలిపారు భీమారం మండలంలో వడ్ల కొనుగోలు మందకొండిగా జరగడంతో రైతులు బిక్కు బిక్కుమంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వారాల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. పాలకుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు అనేక ఇబ్బందులు అనుభవిస్తున్నారని ఆరోపించారు.

రైతు కళ్ళల్లో సంతోషాన్ని నింపుతామన్న పాలకుల మాటలు, గత ప్రభుత్వ పాలకుల మాటలకు ఏమాత్రం తీసుకొని విధంగా నీటి మూట లాగానే మిగిలిపోతున్నాయని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడికక్కడ విపరీతమైన నిలువు దోపిడి పెరిగిపోయిందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఉన్న, ఆ ధాన్యాన్ని విడిచిపెట్టి, చుట్టుపక్కల గ్రామాలలో 17,18 వందల లెక్కన తక్కువ ధరకు రైతులు దగ్గర వడ్లను కొనుగోలు చేస్తున్నారని, కానీ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్ల రాశులు మాత్రం కొనడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించేందుకు లారీలు లేవనే కుంటి సాకులు చెబుతున్న వారు, గ్రామాల్లో కొనుగోలు చేస్తున్న ధాన్యానికి తరలించడానికి లారీలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. ఈ విషయమై రైతులు నిలదీస్తే, కక్ష్య సాధింపు చర్యలు చేస్తూ, కల్లలా వైపే రావడం మానేస్తున్నారన్నారు. తాటిపత్రి మొదలుకొని ప్రతి చిన్నది రైతులే కొనుగోలు చేయాలని, చివరికి లోడై మిల్లు వరకు వెళ్లిన, ఆ మిల్లరు చెప్పిన ప్రకారం వినకపోతే వడ్లు కొనలేని పరిస్థితి రైతన్నలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గోడును జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా స్పందించి, రైతుల గోడును పట్టించుకుని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు జరుగుతున్న దోపిడి పై మే 27న చలో కలెక్టరేట్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, బోడెంకి చందు, నాయకులు లస్మయ్య, దుర్గం బొంద్యాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-05-24)ff_times of varha main (13-2).qxd 5/27/2024 7:29 AM Page 3



# కన్నుల పండుగగా బీరప్ప కామరాతిల కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని సీతారాంపల్లి గ్రామంలోని గొల్లవాడలో గల బీరప్ప ఆలయంలో కుల గురువు భీరయ్య, కామరాతి ల కళ్యాణాన్ని ఆదివారం గొల్ల, కురుమ కులస్తులు, వారి కులాచారం ప్రకారం భీర్న పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునే దాదాపు 110 కి పైగా లగ్నం బోనాలను గొల్ల, కురుమ మహిళలందరూ ఒకే రంగు గల చీరలను ధరించి, బోనాలో బయలుదేరగా, ఒళ్లంతా పసుపు, గంధం పూసుకుని గజ్జలు కట్టుకున్న బీర్న కళాకారులు డోలు, తాళం కొట్టుకుంటూ, శివసత్తుల పునకాల నడుమ బోనాలను గుడి వద్దకు భారీ ర్యాలీగా తీసుకువచ్చి, గుడిలో బోనాలను ప్రతిష్టించారు. అనంతరం భీర్న పూజారులు పసుపు,కుంకుమ, పచ్చతో పెద్దగా పట్నం వేసి, గుడిలో గల లింగాలను పట్నంపై ప్రతిష్టించి, అనాదిగా వస్తున్న కులాచార సాంప్రదాయం ప్రకారం కుల గురువు అయ్యల భీరయ్య కామరాతి ల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుల పెద్దమనిషి, కమిటీ సభ్యులు వేసిన చలవ పందిరిలో కింద భక్తులందరూ, కూర్చుని కన్నుల పండుగగా కళ్యాణాన్ని వీక్షించారు. దాదాపు ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ కళ్యాణాన్ని చూడడానికి గొల్ల,కురుమ కుటుంబాలకు వచ్చిన బంధువులే కాకుండా గ్రామంలోని ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం ఎంతో ఆసక్తితో తరలి వచ్చి, కళ్యాణ వేడుకలను



తిలకించారు. బీర్న కళాకారులు భీరన్న ఒగ్గు కథ చెబుతూ వచ్చిన భక్తులను ఆకట్టుకున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ దాతలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కుల పెద్ద, కమిటీ సభ్యులు, కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా శిర్పా గ్రామం నుండి వచ్చిన బీర్న పూజారులు అందరూ కలిసి కులాచారం ప్రకారం జరగవలసిన తంతులన్నింటిని నిర్వహించి, కులస్తులతో పాటు భక్తుల మెప్పు పొందారు. బుధవారం పెద్ద ఎత్తున గొల్ల, కురుమ మహిళలు పోసే బోనాలు, భీర్న కాళాకారులు ఒగ్గుకథతో పాటు అయ్యల్ల భీరయ్య కామరాతి వేషధారణలతో నాగవెళ్ళి కార్యక్రమం మరింతగా అలరించే విధంగా పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## గుట్కా, పాన్ మసాలాలపై ప్రభుత్వం నిషేధం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:


టొబాకో, నికోటిన్ కలిగిన గుట్కా పాన్ మసాలా తయారీ నిలువ, సరఫరా, రవాణా, అమ్మకంపై నిషేధం విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి ఏడాది పాటు నిషేధం అమలులో ఉంటుందని తెలిపారు. నిబంధన లో ఉల్లం గించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మున్సిపాలిటీ నీ పాలించే నాయకులే ఫిర్యాదు ఇవ్వటం హాస్యాస్పదం.. బిజెపి.

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్లని తీసుకుని కలెక్టర్ దగ్గరికి వెళ్లి బాన్సువాడ పట్టణంలోని 10% ల్యాండ్ లు కబ్జాలకు గురవుతున్నాయని వినతి పత్రం ఇవ్వడం హాస్యస్పదంగా ఉందని బిజెపి నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలో ఉన్న నాయకులే ప్రభుత్వ భూములు కాపాడాలని ఇవ్వడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు కాపాడాలని బిజెపి తరపున గుడు గుట్ల అనిల్ కుమార్ బాన్సువాడ బిజెపి టౌన్ సెక్రటరీ గతంలో ప్రభుత్వ భూములు 10% ల్యాండ్లు కాపాడాలని, పర్సెంట్ ల్యాండ్లపైన బిజెపి పార్టీ తరపున ఎన్నోసార్లు పోరాటం చేసాము అని పేర్కొన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి పట్టించుకోవాలని కోరుతున్నాం అని వారు పేర్కొన్నారు.

## రుద్రూర్లో గర్జించిన వానదేవుడు గాల్లో లేచిన చెట్లు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో ఇప్పుడు పడని విధంగా ఒకటేసారి వాన పడడం ఆచార్య పరిచింది.స్థానిక ప్రజలను వానతోపాటు గాలి దుమానం అతివేగంగా వియడం వలన పెద్దపెద్ద చెట్లు గాల్లో లేచాయి.చెట్టు లేచి వాహనంపై న కూడా పడ్డాయి. ఎంతో మంది స్థానికులు గాయాల పాలయ్యారు. ఇంటి దగ్గర ఉన్న చెట్లు సైతం ఇళ్లపై పడిపోయి ఎంతో మందికి నష్టం జరిగింది .జీవితంలో ఎప్పుడు చూడని విధంగా ఈరోజు వర్షం పడిందని రుద్రూర్ మండల ప్రజలు తెలుపుతున్నారు.ఈ రోజంతా రుద్రూర్ మండల కరెంటు కూడా ఉండదని కొందరు అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు.ఈదర గాలులు బీభత్సం సృష్టించాయి.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం జూన్ 19న పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్, సికిల్ తాల్ పిల్లలకు జూన్ 16న నిర్వహించు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తలసేమియా సికిల్ సెల్ ట్రాన్స్ఫ్యూషన్ సెంటర్ ఇంచార్జ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిమటాలజిస్ట్ వైద్యుడు డాక్టర్ రంజిత్ కుమార్, హైదరాబాద్ సిఎస్ సిటిజన్స్ ఆసుపత్రి వైద్య నిపుణులచే వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు మే 30వ లోపు బ్లడ్ బ్యాంక్ మొబైల్ నెంబర్ 7036222259 కు ఫోన్ చేసి, తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు.

## ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరుగుతున్న ధరలు సామాన్యులకు గుది బండగా మారాయని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ రాజలింగు మోతె ఆరోపించారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి హరిచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే పెరుగుతున్న ఎండలకు తోడు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు రోజు రోజుకు పెరగటంతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ధరలను నియంత్రించడం కోసం జిల్లాల వారీగా ధరల పర్యవేక్షణ కమిటీలు ఉన్నా, అధికారులు పట్టించుకోవడం లేదని, పన్నుల పేరుతో ప్రజలపై భారం వేస్తున్న ప్రభుత్వాలు, నిత్యావసర ధరల నియంత్రణకు ప్రయత్నించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను అరికట్టడానికి పాలక ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వాసాల శంకర్, నల్లమలపు రాము, రూపేష్ పాల్గొన్నారు.

## బుక్కులు, యూనిఫామ్ లు విక్రయించవద్దు..డి ఈ ఓ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



జిల్లాలోని ప్రైవేట్ స్కూల్లో బుక్కులు,యూనిఫాం లు విద్యా ర్థులకు సంబంధించిన ఇతర సామాగ్రిని విక్ర యించవద్దని యాజమాన్యాలకు డీఈవో రాజు ఆదేశించారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేయవద్దని, స్కూల్ పేర్లను తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కుమ్మరి సంఘం ఆద్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను ఆదివారం పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సంజీవ్ కు కుమ్మరి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ శుభాకాంక్షలు తెలుపుతూ,శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,సంజీవ్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సారం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జరుగుతున్న దోపిడిని అరికట్టాలి

**మే 27న చలో కలెక్టరేట్**

**సిపిఐ జిల్లా కార్యదర్శి సంకె రవి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వ్యాపారులు, లారీ ట్రాన్స్ పోర్ట్, మిల్లర్లు, రైతులకు చేస్తున్న దోపిడిని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. జిల్లాలోని కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, వడ్లు కొనుగోలులో జరుగుతున్న దోపిడికి వ్యతిరేకంగా మే 27న చలో కలెక్టరేట్ కు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చి, 20, 30 రోజులు గడిచిపోతున్న , వడ్లని కల్లల్లో, కొనుగోలు కేంద్రాల్లో నిలువ పడి ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో కాంట వేసి, బస్తాలు నిండి ఉన్న లారీలు రావడం లేదన్నారు. బస్తాకు 3 నుంచి 5 కిలోల కట్టింగ్ అంగీకరించాలని రైతులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. పంట పండించిన రైతులు తమ పంట అమ్ముకోవడం కోసం పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడెంకి చందు, దూలం శ్రీనివాస్, కోటపల్లి



మండల కార్యదర్శి కావిరి రవి, టిఏజిఎస్ జిల్లా అధ్యక్షుడు బాగాల రాజన్న, నాయకులు రెడ్డి బక్కన్న, లచ్చన్న, సిపిఎం నాయకులు ఉమారాణి, కరంభీ, లక్ష్మి, బొంద్యాలు, కుమార్, సమ్మక్క, భూదక్క, రాజేశ్వరి, మల్లేశ్వరి, రామయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిస్సహాయ నిరుపేద కుటుంబాలు ఎలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ఉండి, వారికి సహాయ సహకారాలు అందజేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ తెలిపారు. పట్టణానికి చెందిన పరమేష్ దయాలసిస్ వ్యాధితో బాధపడుతుండగా, సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పరమేశ్ స్వగృహంలో ఆయన కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం, నిత్యవసర సరకులు అందజేశారు. ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అజీమొద్దీన్ మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయిన తర్వాత పరమేష్ పిల్లలకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలు తదితర వాటిని సొసైటీ తరపున అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన టిఎంటి మేనేజర్ రాధ, రవీందర్, అజయ్, సాయి, ఆనంద్, తదితర దాతలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరమేష్ కుటుంబానికి ఇప్పుడు దాతల సహకారం ఎంతో అవసరమని, ఎవరైనా దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే ఎవరైనా ఆపద ఉంటే, తమ సొసైటీ ని సంప్రదిస్తే, తోచిన విధంగా సహాయ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, సభ్యులు చరణ్, నాగరాజు, చింటూ, షారుక్, రాకేష్, రాజు, అజయ్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మూలించాలి..

**నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు...**

**-డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , మండల కార్యదర్శి చైతన్య రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర నాయకుడు ఆనగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా నాయకుడు శ్రీకాంత్, మండల కార్యదర్శి చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత నిర్ణీత లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన వారని, కాగా నేడు గంజాయికి బానిసలుగా మారుతున్నారని, దేశవ్యాప్తంగా ఆల్కహాల్ తరవాత ఎక్కువ మంది గంజాయికి వ్యసనపరులుగా మారుతున్నారని, అందులో ముఖ్యంగా యువత ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఎంటో తెలియని స్థితిలో తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ గంజాయి




విక్రయదారులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయితో పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండటం మరింత కలవరపాటుకు గురిచేస్తోందని, భావితరం గంజాయి ఊబిలో కూరుకుపోతోందని తెలియజేశారు. తొలుత ఆ మత్తుకోసం, అనంతరం దాని ద్వారా ధనం సంపాదించడానికి అడ్డదారులు తొక్కుతూ నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటటూ తల్లిదండ్రులకు తీరని శోఖాన్ని మిగులుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడంలో ఉపేక్షించక మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీమాన్ ఉపాధ్యక్షులు మల్లేష్, నరేష్ సహాయ కార్యదర్శి వంశీ, అభి, రాజు కోశాధికారి బన్నీ కమిటీ సభ్యులు టైని, సాయి సాగర్, అనిల్ సాయికుమార్, మురళీ, లక్ష్మణ్, రాజేందర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు...

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు డిమాండ్ చేశార. శనివారం వారు గనిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి, తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్ తో సమావేశమై, సమస్యలపై చర్చించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తారని మేనేజర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.ఖతీంఅఎశీఅఖ శీతీఫ్శీతీఆ అఅషతీవసఅఎఅశ్రీఙవతీ



TIMES OF VARTHA (27-05-24)ff_times of varha main (13-2).qxd 5/27/2024 7:29 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
27-05-2024



## పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య కు గురైన ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం రామ చంద్ర పల్లె కు చెందిన నందికొండ సైదులు సావిత్రమ్మ పెద్ద కుమారుడు నందికొండ వెంకన్న వయస్సు 25 సంవత్సరాల యువకుడు గత నాలుగు రోజులుగా కనిపించడం లేదని సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా అదివారం రోజు మోతె మండల పరిధిలోని రాఘవ పురం స్టేజి గ్రామం లో ని చుట్టు గుంట చెరువు సమీపం లోని బండ ప్రక్కన సగం కాలిపోయిన శవం లభ్యం కావడం తో పోలీసుల సమాచారం మేరకు మృతుని కుటుంబసభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకొని గతం లో జరిగిన పలు ఘటనలు మీడియాకు తెలిపారు కట్టంగుర్ మండల పరిధిలోని రసూల్ గూడ కు చెందిన తోటి స్నేహితునికి గొడవ జరగడం తో ఆ ఘర్షణ లో నా కొడుకు ఉన్నాడనీ కేసు పెట్టడం తో కొంత కాలం జైలుకు వెళ్ళి వచ్చిన తరువాత సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామం లో తన స్వంత పెద్దమ్మ ఇంటి వద్ద సుమారు గా ఒక సంవత్సర కాలం గా అంటూ సూర్యాపేట లోని ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ లో పని చేస్తున్నాడని పాత కక్షలతో నాకొడుకుని లేకుండా చేశారని రోదిస్తూ తెలిపారు ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## పెట్రోల్ బంక్ సిబ్బందిపై మందు బాబుల దాడి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి: పెట్రోల్ బంకులోకి వచ్చే వాహనాలకు ఇబ్బంది కలగకుండా టు వీలర్ బైక్ ప్రక్కకు పెట్టుకోవాలని సూచించిన పెట్రోల్ బంక్ సిబ్బందిపై మందుబాబులు దాడికి పాల్పడిన సంఘటన హయత్ నగర్ లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే దారిలో గల భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి పెట్రోల్ కోసం వాహనాలు బంకులోకి వెళ్లే దారి పక్కన వారి బైక్ నిలిపి పక్కనే ఉన్న వైన్ షాప్ లోకి వెళుతుండగా అక్కడ ఉన్న పెట్రోల్ బంక్ సిబ్బంది ఇక్కడ బైక్ నిలిపితే వచ్చి పోయే వారికి ఇబ్బందిగా ఉంటుందని బైకును కొంచెం పక్కకు పెట్టుకోవాలని సూచించాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఇద్దరు మందుబాబులు చిందులు వేస్తూ మాటల్లో చెప్పలేని విధంగా బూతులు తిడుతూ అతనిపై దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని వారిని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కుత్బుల్లాపూర్ డివిజన్ లో 50 మందికి పైగా నకిలీ డాక్టర్లు పట్టివేత...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ డివిజన్ లో తెలంగాణ వైద్య మండలి సభ్యులు ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్(ఐడిపిల్ , చింతల్ , షాపుర్ నగర్ ) ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో 50 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. ఎనిమిది మంది సభ్యులు వేర్వేరు బృందాలుగా ఒకేసారి తనిఖీలు జరిపారు. నకిలీ వైద్యులు తమ ఆరోగ్య కేంద్రాల్లో రోగులను చేర్చుకుని పెద్ద సంఖ్యలో యాంటీబయాటిక్స్(ఆంటిబయోటిక్స్) ఇస్తున్నట్లు గుర్తించారు.తాము వైద్యులుగా పేర్కొంటూ బోర్డు పెట్టుకోవడమే కాక, వారికి అనుసంధానంగా మెడికల్ షాపులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు కూడా పెట్టుకున్నారని అధికారులు తెలిపారు. దాదాపు యాభై మంది నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, ఇద్దరిని జైలుకు పంపినట్లు వెల్లడించారు. తనిఖీల్లో డాక్టర్ ప్రతిభాలక్ష్మి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సన్నీ డేవిస్, డాక్టర్ ఇమ్రాన్ అలీ, డాక్టర్ కే. విష్ణు, పాండు తదితరులు పాల్గొన్నారు....

# ఎస్సి 57 ఉపకులాల ప్రత్యేక కార్పొరేషన్ కోసం కృషి చేస్తా

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలోని ఎస్సీ వర్గానికి చెందిన 57 ఉపకులాల ప్రత్యేక కార్పొరేషన్ కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని టి.ఎన్.జి.వో భవన్ లో గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్సి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోసంగి కులస్తులు వెనుకబాటును గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎస్సి ఉపకులంలో ఒకటైన గోసంగిలకు మిగతా కులాలకు మేలు జరిగి వారి అభివృద్ధికి ప్రత్యేక ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో గోసంగిలకు అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం గోసంగి ఈ సంవత్సరం 10వ తరగతి మెరిట్ సాధించిన గోసంగి విద్యార్థులకు జ్ఞాపకం బహుకరించి ఘనంగా సత్కరించారు.



### ప్రభుత్వాలు తమను ఓటు బ్యాంకు గానే చూశాయి కానీ జీవితాలు బాగు చేయలేదు...

### అధ్యక్షుడు గంధం రాజేష్

అనంతరం గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేష్ మాట్లాడుతూ అభివృద్ధి, అధికారం జాడలేని ఎస్సీ ఉపకులాలు ఒకప్పుడు పల్లెల్లో కులవృత్తులు చేసుకుంటూ, సంచార జీవనంచేస్తూ, కళారూపాలను ప్రదర్శిస్తు పొట్టగడుపుకుని జీవించే దళిత ఉపకులాలు నేడు వారిని పట్టించుకునే నాధుడు లేక విలవిలలాడుతున్నాయని అన్నారు. ఎస్సీలలో ఉన్న 57 ఉపకులాలకు అభివృద్ధి, అధికారం అందని ద్రాక్షలే అయిన స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సీలలో రెండు కులాలు తప్ప మిగతా కులాలు ఇప్పటికి కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 57 ఉపకులాల లో సుమారు ఇరవై రెండు లక్షల జనాబాను కలిగి ఉన్నప్పటికి ఈ కులాలకు కనీస గుర్తింపు లేదని, సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షతకు గురైతూ చిన్న చిన్న వృత్తులు చేసుకుంటు బిక్షాటన చేస్తూ సంచార జీవనం సాగించే ఈ దళిత ఉపకులాలను గత ప్రభుత్వాలు పార్టీలు ఓటు బ్యాంకుగానే చూశాయి కాని వారి బ్రతుకులు బాగు చేసే ప్రయత్నం చేయలేదన్నారు. అంతో ఇంతో అభివృద్ధి చెందిన మాల, మాదిగ సోదరులు రాజ్యాంగ పరంగా దళితులకు అందే ఫలాలు తామే అనుభవించడం తప్ప మమ్మల్ని గుర్తించి అవకాశాలు కల్పించిన సందర్భాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమాజం లో దళితులలో ఇన్ని కులాలు ఉన్నాయన్న విషయం కూడా తెలియని పరిస్థితి సమాజంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పూర్తి నమ్మకం ఉందని, త్వరలోనే ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవ తీసుకుని ముఖ్యమంత్రికి విన్నవించాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండ మాట్లాడతానని హామీ ఇవ్వడంతో గోసంగీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోసంగి సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు గంధం బుద్దిరాజు, గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈర్నాల లక్ష్మణ్, ఎస్సి ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పస్తం పరుశురాం, గోసంగి యువజన సంఘం అధ్యక్షుడు ఈర్నాల వినోద్ కుమార్, కొండపల్లి గంగాధర్, వెంకటరమణ, కళ్లెం గంగాధర్, సదుల వీరేషం, గంధం లింబాద్రి, కిషోర్, సంగయ్య, కళ్లెం రాములు, రాజేందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో బోలెరో వాహనం బోల్తా..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అతివేగంతో వస్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి ఫల్టీ కొట్టిన సంఘటన జాన్కంపేట్ గ్రామంలో ఆదివారం జరిగింది. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు బియ్యం లోడ్ తో వెళుతున్న ఏపీ25 ఎక్స్ 8747 నెంబరుగల బోలెరో వాహనం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో అతివేగంగా వెళుతూ మూలమలుపు వద్ద అదుపు తప్పటంతో డివైడర్ ను ఢీకొని బోల్తా కొట్టింది.ఆ సమయంలో రోడ్డుపై ఎలాంటివాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈఘటనలో ఎవరికి గాయాలు కాకపోగా డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి ఘటనకు గల కారణాలు తెలుసుకొన్నారు.

## బీడీ కార్మికుల నూతన వేతన ఒప్పందంకై జరిగిన చర్చలు సఫలం..

### పెరిగిన వేతనాలు మే 1 నుంచి అమలు...

### ఐఎఫ్‌టియూ జిల్లా ఉపాధ్యక్షుడు బి మల్లేష్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల మండలం జానకంపేట్ గ్రామంలో బీడీ కార్మికులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్టీయూ )జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేష్ మాట్లాడుతూ...గతంలో బీడీ కార్మికుల వేతనాలకై చేసుకున్నా ఒప్పందం ఏప్రిల్3 న ముగియడంతో కొత్త ఒప్పందంకై బీడీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ కు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగిందని దీంతో మే 25 న హైదరాబాదులోని కొంపల్లి లో బీడీ యజమానుల అసోసియేషన్ ప్రతినిధులు- కార్మిక నాయకులతో చర్చలు జరిగాయని అన్నారు. అట్టి చర్చలలో బీడీలు చుట్టే కార్మికులకు వేయి బీడీలకు రూ 4-25 పైసలు, నెలసరి ఉద్యోగులకు ప్రస్తుతం చెల్లిస్తున్న దానిపైన రూ 1,700 లు, బీడీ ప్యాకర్లకు 3,650 లు చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని, నూతనంగా పెరిగిన వాటిని మే నెల ఒకటో తేదీ నుండి చెల్లించుటకు యజమాన్యాలు అంగీకరించాయని బి మల్లేష్ తెలిపారు.ఈనూతన ఒప్పందం మూలంగా రాష్ట్రవ్యాప్తంగా బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న 7లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ చర్చలలో బీడీ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు హితేంద్ర ఉపాధ్యాయ, ధర్మేందర్ గాంధీ, దేశాయి బీడీ ప్రొడక్షన్ మేనేజర్ రష్మీ కాంత్ పటేల్, టెలిఫోన్ బీడీ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ రమన్,చార్ భాయ్ బీడీ ఫ్యాక్టరీ ప్రతినిధిలు, బీడీ కమిషన్ ఏజెంటు రాజేశ్వర్ మరియు బీడీ కార్మికుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల హక్కుల పోరాటానికి సన్నద్ధం కావాలి




### చంద్ర సింహ సంతాప సభలో నాయకుల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికుల హక్కుల పోరాటం కోసం సన్నద్ధం కావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మిక సిఐటియు నాయకుడు చంద్ర సింహా సంతాప సభ సిఐటియు కార్యాలయంలో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి యూనియన్ గౌరవాధ్యక్షులు ఏ. రమేష్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు నిత్యం పని భారంతో కనీస వేతనాలు అమలు కాక ఉద్యోగ భద్రత లేక సతమతమవుతున్న సందర్భంలో వారి పక్షాన కార్మికుల హక్కులకై పోరాడిన వ్యక్తి చంద్ర సింహాని మన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో మున్సిపల్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనాల కన్నా ఎక్కువ ఇస్తున్నారని, ఆ వేతనాలను తెలంగాణలో కూడా అమలు జరుపుతామని గత ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అమలు కావటం లేదని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేస్తామని చెప్పి ఉద్యోగ భద్రత లేకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను ఇవ్వకుండా పని భారాన్ని మోపుతున్నారని ప్రశ్నించిన వారి పైన వేధింపులకు పాల్పడుతున్నారని, అదేవిధంగా కనీసం చనిపోయిన కార్మికులకు గత పది సంవత్సరాల నుంచి ప్రభుత్వం దహన సంస్కారాలకు రూ.20వేలు ప్రకటించినప్పటికీ వాటిని కూడా ఇవ్వకుండా నిజామాబాదులో జిల్లాలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఐక్యంగా పోరాడినప్పుడే కనీస వేతనాలు అమలు అవుతాయని, సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు కార్మికులు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో మున్సిపల్ యూనియన్ నాయకులు భూపతి, ఏకనాథ్, వర్మ, శంకర్, మోహన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబానికి యూనియన్ తరపున ఆర్థిక సహకారం అందించారు.

## బీడీ కార్మికుల వేతనాల పెంపు బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల విజయం

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీడీ కార్మికుల వేతనాల పెంపు బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల విజయమేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి చాటన్ తదితరుల కార్మికులకు బీడీ యజమాన్యం ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మూల వేతనం ఒప్పందం జరుగుతుందన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ నోటీస్ లకు ఆందోళనకు దిగివచ్చి బీడీ యజమాన్యం నిన్న హైదరాబాద్ కొంపల్లి మినర్వా గ్రాండ్ హొటల్లో సిఐటియు ఇతర కార్మిక సంఘాలతో చర్చలు జరిగాయని, ఈ చర్చలలో బీడీ యజమాన్యంతో చేసుకున్న ఒప్పందం బీడీలు చుట్టే వారికి ప్రస్తుతం 1000 బీడీలకు రూ 245.80 అందుతుండగా, దానికి 4,25 పైసలు పెరిగిందని. బోనస్ లతో కలిపి వేతనం రూ 249.99 కి చేరుతుందని. బీడీ ప్యాకర్లకు ప్రస్తుతం వస్తున్న దానిపై రూ.3,650లు పెరిగిందన్నారు. బట్టి చట్టం నెలసరి ఉద్యోగులకు రూ.1700లు పెరిగిందని, కొత్త ఒప్పందం ప్రకారం మే నెల నుంచి అమలు చేస్తామని బీడీ యజమాన్యం అన్నారు. రెండేళ్ల పాటు ఇవి అమల్లో ఉంటాయి. చేసిన కొత్త వేతన ఒప్పందం అన్ని బీడీ కంపెనీలలో అమలు అయ్యే విధంగా బీడీ యజమాన్యం చొరవ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ యూనియన్ నాయకులు, జమీల్, నవీన్, మైనుద్దీన్, గోవర్ధన్ ఘాజి, నవాబ్, అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
27-05-2024



# సూర్యాపేట రూరల్ పరిధిలో యువకుని మిస్సింగ్ కలకలం

**వెంకటేష్ మిస్సింగ్ కేసును చేయించిన రూరల్ పోలీసులు**

**మోతే మండల శివారులో పెట్రోల్ పోసి తలపెట్టినట్టు గుర్తించిన పోలీసులు**





టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూడు రోజుల క్రితం కిడ్నాప్ కు గురైన నందికొండ వెంకన్న అలియాస్ వెంకటేష్, సూర్యాపేటలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న వెంకటేష్, వెంకటేష్ నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామం,మూడేళ్ల క్రితం కట్టంగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్, అప్పటి నుండి గ్రామానికి దూరంగా ఉంటూ గత ఆరు నెలలుగా సూర్యాపేట మండలం టేకుమట్ల బంధువుల ఇంట్లో ఉంటున్న వెంకటేష్,రాజుగారి తోట సమీపంలో వెంకటేష్ బైక్ ను గుర్తించిన రూరల్ పోలీసులు.మోతే మండల శివారులో పెట్రోల్ పోసి తగులబెట్టినట్టు నిర్ధారన చేసిన పోలీసులు. నిందితులను అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబుబాబాద్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

నల్గొండ ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మే -27 న నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కొనసాగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ఓటు వేయాలనే సమాచారాన్ని తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు వేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు కలవని ప్రతి ఒక్క పట్టభద్రుల ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటు వేయవలసిందిగా పట్టభద్రుల ఓటర్లకు సూచించారు. ఆదివారం రోజు ఫాతిమా హైస్కూల్ మహబూబాబాద్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు లోకల్ బాడీ, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ ల పర్యవేక్షణలో పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు




తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో 18 మండల కేంద్రాల లో 36 పోలింగ్ కేంద్రాలకు డివిజన్ కేంద్రాలైన మహబూబాబాద్ లోని ఫాతిమా హైస్కూల్, తొర్రూరు లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు పంపిణీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని కలెక్టర్ అన్నారు.

8 రూట్లలో 8 మంది సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని,39 మంది ప్రిసైడిం గ్ అధికారులు ,ఏపీవోలు, ఓపిఓలు 137 మంది పోలింగ్ అధికారులు,40 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగింది.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగు మెటీరియల్స్ తో సహా పోలింగ్ బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తుతో పోలింగ్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం ఓటర్లు 34,933 కాగా అందులో 22,948 పురుషులుగాను 11 985 స్త్రీలుగా ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు,మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి,మరియు పోలింగ్ అధికారులు సిబ్బందితోపాటు రెవెన్యూ యంత్రాంగం ఉన్నారు.

# రావినూతల ఊర చెరువులో అక్రమ మట్టి రవాణా

- ఎన్నిసార్లు ఫోన్ చేసినా కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు
- రాత్రి 8గంటల దాటిన ఆగని మట్టిరవాణా
- గ్రామంలో మట్టిరవాణాతో ఇబ్బంది పెడుతున్న గ్రామ ప్రజలు
- ఏ వీధి చూసిన ఏ ఇల్లు చూసినా దుమ్ముతో నిండిపోయిన గ్రామం
- ఎన్నిసార్లు ఫోన్ చేసినా కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు
- ముడుపులో తీసుకొని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు.?
- ఇరిగేషన్ అధికారులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామన్న గ్రామస్తులు









టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామ ఉర చెరువు నుండి రాత్రి 8 గంటలైనా కూడా మట్టి రవాణా జరిపిస్తూ గ్రామ ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారు. ప్రభుత్వం చెరువులను పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలను పెంచడంతోపాటు ఎన్నో రకాల రసాయనాలు కలిగిన మట్టిని రైతుల వ్యవసాయ భూముల్లో తరలించడం ద్వారా రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో చెరువులలో మట్టిని తరలించటానికి అనుమతులు ఇవ్వడం జరిగినది. కానీ ఇలా ఇచ్చిన అనుమతులు మట్టి దళారులకు వరంగా మారింది. లెక్కకు మించిన జెసిబి లతో చెరువులో అనుమతులకు మించి వాళ్ళ ఇష్టారాజ్యంగా మట్టిని తరలించటం ఒక రైతు పేరు మీద అనుమతులు తెచ్చి వ్యాపార సముదాయాలకు, గృహ అవసరాలకు ఎక్కువ ధరకు అమ్ము కొని లాభాలను అర్జిస్తున్నారు. ఈ తతంగంలో అధికారులకు కూడా వారి వారి స్థాయిని బట్టి ముడుపులు ముట్ట చెబుతు న్నారని కాబట్టే అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. రైతులకు అధికారులు ఇచ్చే అనుమతులలో కేవలం వారి వారి గ్రామ రెవెన్యూ పరిధిలోనే మట్టిని తరలించాల్సి ఉండగా దళారులు ఇష్టారాజ్యంగా పక్క గ్రామాలకు కూడా మట్టిని తరలిస్తున్నారని అనుమతులు ఇచ్చిన అధికారులు మట్టి అనుమతులు ఇచ్చిన రైతులకు చేరుతుందా లేదా అని చూసిన దాఖలాలు లేవు.. మట్టి ట్రాక్టర్లు అతి వేగంతో గ్రామాల్లో నడుపుతున్నారని గ్రామంలోని పిల్లలు రోడ్డుపైకి వెళితే భయం వేస్తుందని అనుభవం లేని ట్రాక్టర్ డ్రైవర్లు భారీ సౌండ్ సిస్టంతో శబ్ద కాలుష్యం చేస్తూ గ్రామంలో నుంచి మట్టి తరలిస్తున్న సమయంలో వీధులన్నీ మట్టి మాయం చేస్తూ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఇచ్చిన అనుమతులు కేవలం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న రాత్రి 8:00 వరకు కూడా మట్టి తోలకాలు ఆపకుండా జరుపుతున్నారని దీనివల్ల గ్రామంలోని ఇల్లు వీధులన్నీ దుమ్ము అవటంతో ప్రజలు ఎండ తీవ్రతకి కనీసం బయటికి వచ్చి ఇంటిముందుల కూర్చుందాం అన్న ట్రాక్టర్ శబ్దాలతో దుమ్ముతో బయటకు రాలేని పరిస్థితి కరెంటు పోయిన చిన్న పిల్లలతో ఇంట్లోనే గడపాల్సిన పరిస్థితి ఎన్నిసార్లు అధికారులకు ఫోన్ చేసి చెప్పిన వచ్చి చూసిన దాఖలాలు లేవు దీనిపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తెలియజేశారు.

# ఘనంగా పూర్వవిద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఎస్.వి.కృషి రిసార్ట్ లో ఆదివారం ఐనవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2004-05 సంవత్సరం పదవ తరగతి బృందం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారికి విద్యను బోధించిన గురుదేవులకు పుష్ప గుచ్చాలను అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని, తాము చదువుకున్ననాటి గత స్మృతులను, చిన్న నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని, ఆత్మీయంగా పలకరించుకుంటూ, ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ....వివిధ రంగాల్లో రాణిస్తూ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడి, అత్యున్నత స్థానాలను పొందాలని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమావేశ కార్యక్రమం విజయవంతంలో ఎస్వీ కృషి రిసార్ట్ యజమాని పోలపెల్లి రాజిరెడ్డి సహకారం, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఒకచోట సమావేశపరుచుటలో ఆర్గనైజేషన్ సభ్యుల (సురేష్) బృందం కృషి మరువలేనిదని ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



జరుగనున్న పట్టభద్రుల ఎన్నికలను సిబ్బంది సమర్థవంతంగా నిర్వించాలని నల్లగొండ, కంభం వరంగల్ నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హన్మంతు కే జేండగే తెలిపారు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నిక పురస్కరించుకొని ఆదివారం ఆయన రాయగిరి విద్యాజ్యోతి హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రాచకొండ డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర తో కలిసి సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ స్వీకరిస్తున్న పోలింగ్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ..... మీకు కేటాయించిన పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని రేపటి పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.సోమవారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించబడుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 7784 మంది స్త్రీలు, 12,421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 5458 మంది స్త్రీలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని తెలిపారు.




# బీభత్సం సృష్టించిన ఈదురు గాలులు

**నేల కూలిన విద్యుత్ స్తంభాలు, వృక్షాలు, భారీ హోర్డింగులు**

**జనజీవనం అస్తవ్యస్తం**







టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఆదివారం మధ్యాహ్నం సమయంలో భారీగా ఈదురు గాలులు వీచడంతో జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. సుమారు రెండు గంటల సమయంలో ఈదురు గాలులు మొదలై భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు బిల్డింగులపై ఏర్పాటు చేసిన హోర్డిం గులు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో భారీగా వీచిన ఈదురు గాలులకు ఒక చెట్టు నేలపై పడడంతో ఓ వ్యక్తి త్రుటిలో తప్పించుకున్నాడు. గౌరెల్లి ప్రతాప సింగారం వెళ్లే బ్రిడ్జిపై విద్యుత్ స్తంభం నేలకు ఒరగగా, గౌరెల్లి నుండి నాగోలు వెళ్లే రేడియల్ గౌరెల్లి చౌరస్తాలో ఓ బిల్డింగ్ పై ఏర్పాటు చేసిన హోర్డింగ్ కుప్ప కూలింది. వనస్థలిపురం లోని గణేష్ టెంపుల్ వద్ద ఓ వృక్షం కూలడంతో కొన్ని కార్లు ధ్వంసం అయ్యాయి. భారీ ఈదురు గాలుల వలన భారీ వృక్షాలు హోర్డింగులు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని రోడ్లపై గల్లీలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు పరిసరాలను గమనిస్తూ జాగ్రత్తగా ముందుకు వెళ్లాలని జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

TIMES OF VARTHA (27-05-24)ff_times of varha main (13-2).qxd 5/27/2024 7:29 AM Page 6



# మహిమగల మల్లన్నకు
# మోకాళ్ళపై నడకతో భక్తుడు మొక్కు చెల్లింపు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన చింతకాయల నాగరాజు బామ్మర్ది గందసిరి రజినీకాంత్ ఈ నెల 17వ తేదిన బైక్ పైనుండి పడిన ప్రమాదంలో తలకు తీవ్రంగా దెబ్బ తగిలి ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమయంలో రజినీకాంత్ ప్రాణాపాయ స్థితి నుండి రక్షించబడాలని, నాగరాజు మహిమ గల శ్రీ ఐనవోలు మల్లిఖార్జున (మల్లన్న) స్వామివారికి మోకాళ్ళ పై నడుచుకుంటూ వస్తానని మొక్కుకున్నాడు. ప్రస్తుతం మల్లన్న స్వామి వారి దయవల్ల రజినీకాంత్ ప్రాణాపాయ స్థితి నుండి బయట పడడం జరిగిందని, నాగరాజు శ్రీ మల్లన్న స్వామి వారికి ఆదివారం ఐనవోలు నంది సెంటర్ నుండి దేవాలయం లోకి మోకాళ్లపై నడుచుకుంటూ వచ్చి, స్వామి వారికి మొక్కు అప్పగించడం జరిగినదని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు అన్నారు. అనంతరం దేవాలయ అర్చకులు అర్చన చేసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి, రజినీకాంత్ ఆరోగ్యం బాగుండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, అయినవోలు మధుకర్ శర్మ, నందనం భాను ప్రసాద్, ఆలయ అర్చక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్స్‌లో
# రూ.1,100 కోట్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)..

ఈ కుంభకోణం రెండు భాగాలుగా జరిగిందని వివరించారు. ముందుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేకరించి మిల్లర్ల దగ్గర ఉంచిన 35 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని విక్రయించేందుకు మూడు నెలల కింద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ గ్లోబల్ టెండర్ల కహానీకి తెరలేపిందని చెప్పారు. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడీకి తెరలేపారని అన్నారు. క్వింటాలుకు రూ.2100 కు కొనుగోలు చేయానికి రైస్ మిల్లర్లు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ దాన్ని రిజెక్ట్ చేసి.. గ్లోబల్ టెండర్లు పిలిచారని తెలిపారు. ప్రత్యేక నిబంధలు పెట్టి కేవలం నాలుగు కంపెనీలకే టెండర్లు వచ్చేటట్టు చేశారని పేర్కొన్నారు. కేంద్రీయ బండార్, ఎల్‌జి ఇండస్ట్రీస్, హిందూస్తాన్ కంపెనీ, నాకహాఫ్ అనే నాలుగు సంస్థలు ఈ టెండర్లను దక్కించుకున్నాయని అన్నారు. నాలుగు సంస్థలు దాదాపు ఒకే ధరకు టెండర్ వేశాయంటే%ా% ఇది రింగు కాక మరేమిటని రేవంత్ సర్కార్‌ను కెటిఆర్ ప్రశ్నించారు. గ్లోబల్ టెండర్లు పిలిచి మొత్తం 4 సంస్థలకే కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. కేంద్రీయ భండార్ సంస్థను తమ ప్రభుత్వం బ్లాక్ చేసిందని తెలిపారు. ఇప్పుడు నిబంధనలు మార్చేసి మళ్లీ కేంద్రీయ భండార్ సంస్థకే టెండర్ కట్టబెట్టిందని ధ్వజమెత్తారు. 35 లక్షల టన్నుల ధాన్యం విక్రయాన్ని క్వింటాల్‌కు రూ.2007కే ఒప్పందం చేసుకున్నారని వివరించారు.

## కుంభకోణంలో సిఎం రేవంత్ పాత్ర

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం సేకరణ వ్యవహారంలో రూ. 300 కోట్ల స్కామ్ చేశారని కెటిఆర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ పెద్దలు కాంట్రాక్టు సంస్థలతో కుమ్మక్కై 1100 కోట్ల రూపాయల కుంభకోణం చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాలు అనుమతి లేకుండా ఏమీ జరగదనే విషయం అందరికీ తెలుసునని పేర్కొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

(మొదటి పేజీ తరువాయి)..




సర్కారుపై అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్షాల విమర్శలకు ప్రభుత్వ పని తీరే నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే తమ ప్రభుత్వం అభివృద్ధిలో మార్పు తెస్తోందనీ, ఆ మార్పుకు అడ్డు వస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. వారిలో కూడా మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను సలహాలు, సూచనలు ఇవ్వాలంటూ అనేక సార్లు కోరామనీ, వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. తమ ప్రభుత్వం అత్యంత ప్రజాస్వామికంగా ఉందనీ, ప్రజలకు ఇస్తున్న పథకాలను కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పక్కదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎంజీఎం ఆస్పత్రుల్లో గతేడాది 121 సార్లు కరెంట్ బ్రేక్‌డౌన్ అయిందన్నారు. ఎంజీఎం ఆస్పత్రుల్లో ఎలుకలు రోగుల చర్మాన్ని తిన్నాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం సివిల్ సప్లరు శాఖలో అడ్డగోలుగా అప్పులు చేసిందంటూ ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జయహే..జయహే తెలంగాణకు తుది మెరుగులు

**బాణీలను సమకూర్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినిపించిన సంగీత దర్శకుడు కీరవాణి**

**రాష్ట్రావతరణ దినోత్సవాన అధికారికంగా అమల్లోకి ప్రముఖ కవి అందెశ్రీ గీతం**

**సిఎం రేవంత్‌రెడ్డితో కీరవాణి, ప్రజాకవి అందెశ్రీలు భేటీ**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్‌రెడ్డితో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, ప్రజాకవి అందెశ్రీలు భేటీ అయ్యారు. జూన్ 02వ తేదీన జరుగనున్న రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర అధికార గీతంగా 'జయ జయహే తెలంగాణ' పాటను అమల్లోకి తీసుకురానుండగా దానికి సంబంధించిన పాటను కీరవాణి సిఎం రేవంత్‌రెడ్డి ఎదుట పాడి వినిపించారు. 5 రోజుల క్రితం సిఎం రేవంత్ వీరిద్దరు భేటీ అయిన సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతానికి సంబంధించి తుది మెరుగులు దిద్దాలని సిఎం వారికి సూచించగా దానికి తగ్గట్టుగా వారు ఆ గీతానికి తగ్గట్టుగా బాణీలను సమకూర్చి ఆ పాటకు తుది మెరుగులు దిద్దారు. ఈ భేటీలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి సిపిఆర్ఓ అయోధ్యరెడ్డి తదితరులు ఉన్నారు.

# పట్టాలు తప్పిన రైలు



**నల్లగొండ జిల్లా విష్ణుపురం వద్ద ఘటన గంటల తరబడి రైళ్ల రాకపోకలకు అంతరాయం ప్రయాణికుల తీవ్ర ఇక్కట్లు పలు రైళ్ల దారి మళ్లింపు ట్రాక్ పునరుద్ధరణ.. యధావిధిగా రైళ్ల రాకపోకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నల్లగొండ జిల్లా లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. జిల్లాలోని దామరచర్ల మండలం విష్ణుపురం వద్ద గుం టూరు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గూ డ్స్ రైలుకు సంబంధించి 4,5 బోగీలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. బోగీలు పట్టాలు త ప్పగానే లోకో పైలట్ రైలును నిలిపివేశారు. దీం తో మరిన్ని బోగీలు పట్టాలు తప్పే ప్రమాదం త ప్పింది. గంటల తరబడి రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. ఈ నేపథ్యంలోనే ఆ మార్గంలో వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌ను మిర్యాలగూడ నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల నుంచి దారి మళ్లించారు. సుమారు ఈ రెండు రైళ్లు మూడుగంటల పాటు నిలిచిపోయాయి. మా ర్గంలో ప్రయాణించే పలు రైళ్లను ఆయా స్టేషన్‌లలో అధికారులు నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మరో వై పు ట్రాక్ పునరుద్ధణ పనులను అధికారులు వెం టనే చేపట్టారు.రాత్రికల్లా పనులు పూర్తికావడంతో రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి.

## రెండు రైళ్లు విజయవాడ మీదుగా

ఈ నేపథ్యంలోనే 12704 సికింద్రాబాద్ టు హౌరా రైలును పగిడిపల్లి, కాజీపేట, వరంగల్, కొండపల్లి, విజయవాడ మీదుగా దారి మళ్లించినట్టు అధికారులు తెలిపారు. 17016 సికింద్రాబాద్ టు భువనేశ్వర్ రైలును పగిడిపల్లి, కాజీపేట, వరంగల్, కొండపల్లి, విజయవాడ మీదు గా మళ్లించారు. 12795 విజయవాడ టు లిం గంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ సమయాన్ని గం టపాటు రీ షెడ్యూల్ చేశారు.

# ఈదురు గాలి బీభత్సం

**రాష్ట్రవ్యాప్తంగా 14మంది మృతి**

**ఒక్క నాగర్‌కర్నూల్ జిల్లాలోనే ఏడుగురు**

**హైదరాబాద్‌ను వణికించిన ఉరుములు, మెరుపుల**

**వర్షం కొట్టుకుపోయిన ఇళ్ల పైకప్పులు**

**నేల కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు**





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత నాలుగై దు రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కిరి బిక్కిరవుతున్న రాష్ట్ర ప్రజలపై ఆదివారం ఒక్కసారిగా ఈదురు గాలి విరుచుకుపడింది. వాతావరణం చల్లబడిందని ఊపిరి పీల్చుకునేలోగానే నానా బీభత్సం సృష్టించింది. హైదరాబాద్ న గరంలోనూ, శివారు ప్రాంతాలతో సహా రా ష్ట్రంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపుల తో కూడిన ఈదురు గాలి, గాలి వాన ప్రళ యం సృష్టించినంత పని చేసింది. దీంతో కేవలం రెండు మూడు గంటల్లో సుడిగాలి ప్రభావానికి చెట్లు నేలకొరిగాయి, విద్యుత్ సరఫరా ఎక్కడికక్కడే నిలిచిపోయింది. గాలికి రేకులు, గుడిసెల పైకప్పులు కొట్టుకుపోయాయి. పిడుగు పడి 10 ఏళ్ల బాలుడితో సహా పలు సంఘటనల్లో 14 మంది మృత్యువాత పడ్డారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలో గాలివాన సృష్టించిన బీభత్సానికి వేరువేరు ఘటనల్లో మొత్తం ఏడుగురు మృతి చెందగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్ శివారులో నిర్మాణంలో ఉన్న డెయిరీ షెడ్డు భారీ ఈదురుగాలులకు రేకులు ఎగిరిపడి గోడ కూలడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తాడూరు మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లె మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతని భార్య సల్వాజి చెన్నమ్మ (34) అక్కడికక్కడే మృతి చెందగా బిల్లె రాజు (14) బెల్లే మల్లేష్ భార్య పార్వతమ్మ ,మేస్త్రీలు చిన్న నాగులు, కురుమయ్య అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చిన్న నాగులు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన దండు లక్ష్మణ్ (12) అనే బాలుడు పిడుగు పడి మృతి చెందాడు. అదేవిధంగా నాగర్ కర్నూల్ శివారులోని మంతటి గడ్డ వద్ద ప్రధాన రహదారి పై శ్రీశైలం నుంచి వికారాబాద్ కు వెళ్తున్న తూఫాన్ వాహనంపై గాలివాన వస్తున్న క్రమంలో రేకులపై ఉన్న ఇటుకలు వాహనంపై పడి తీవ్రంగా గాయపడిన వికారాబాద్ జిల్లాకు చెందిన వేణు (38) అనే తుఫాన్ డ్రైవర్ తీవ్రంగా గాయపడి జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మర్గ%శ% మధ్యలో మృతి చెందాడు. తెల్కపల్లి మండల కేంద్రానికి చెందిన వెంకటయ్య అతని కుమారుడు లక్ష్మణ్ (13) గ్రామ సమీపాన ఉన్న పొలాల్లోకి మేకలను మేపడానికి వెళ్లారు.
యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి (60), సమీపంలోని ధర్మారెడ్డి గూడెంకు చెందిన ధనుంజయ్ (44) ద్విచక్ర వాహనంపై అల్వాల్‌లో తమ బంధువులకు మామిడి పండ్లు ఇచ్చేందుకు బయలుదేరారు. భారీ వర్షానికి కీసర నుంచి శామీర్‌పేట రహదారిలో తిమ్మాయిపల్లి గ్రామం వద్ద చెట్టు విరిగి పడింది. ఈ ప్రమాదంలో రాంరెడ్డి అక్కడి కక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన ధనుంజయ్‌ను చికిత్స నిమిత్తం ఇసీఐఎల్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. ఈదురు గాలుల తీవ్రతకు పౌల్ట్రీఫామ్ గోడ కూలి బాధితులపై పడింది. గంగాగౌరి శంకర్, భాగ్యమ్మలు అక్కడికక్కడే మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి పడి బెంగాల్‌కు చెందిన మమ్జుల్ షేక్ (33) అనే మేస్త్రీ అక్కడికక్కడే మృతి చెందాడు.

## ఈదురు గాలి ధాటికి వణికిన భాగ్యనగరం

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఇవాళ మధ్యాహ్నం ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. హయత్‌నగర్ ప్రాంతంలో రేకులు, గుడిసెలు సైతం ఎగిరిపోయాయి. ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, వనస్థలిపురం, సరూర్ నగర్, ఎల్బీ నగర్, నాచారం, హబ్సీగూడ, తుర్కయాంజాల్, నల్లకుంట, కాచిగూడ, మల్కాజ్ గిరి, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్ ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఉప్పల్, నాగోల్, మన్సూరాబాద్, మల్కాజిగిరి, తుర్కయంజాల్ తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీ ఈదురుగాలులతో విద్యుత్ సరఫరానిలిచిపోయింది. హయత్‌నగర్ ప్రాంతంలో ఈదురుగాలుల ధాటికి రేకులు, గుడిసెలు ఎగిరిపోయాయి. తూర్పు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, ఉప్పల్, నాగోల్, సరూర్‌నగర్‌లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. నాగారం, కీసర, ఈసిఐఎల్, మౌలాలీ, దమ్మాయిగూడలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల పిడుగులు పడ్డాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066